# మేతవేస్తే అంతామేతే

వి నో ద వ్యా స ం

నైవేద్యం అనే పేరుతో భగవంతుడికి—

లంచం అనే పేరుతో ఉద్యోగికి—

కానుకలనే పేరుతో ఇతరులకి—

మేతలు పసందుగా అమరివున్నాయి.

నేడు మేతవేసేవాడే మహాత్ముడౌతున్నాడు.

రచయిత :

## కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్.యమ్.ఇ.

మాది ఒక పెద్ద పశువులమంద. ఆ పెద్దమందని మళ్ళ తోలుకు రావడానికి ఒక బొడ్డువూడని కుర్రవాడిని కుదిర్చాడు మా బాబు. పశువులమంద పెద్దదవడంచేత ఆ కుర్రపాలేరు తిన్నగా కాయలేక పోయేవాడు. దూడలు తరుచు మంద తప్పి పోయేవి.

మా అన్నగారికి కోపమేరాదు. వస్తే అతన్ని పట్ట పగ్గాలు వుండవు. ఒకనాడు మా అన్న ఆ పసులకాపరిని పట్టుకొని ప్రక్కలు విరగ తన్నాడు. బ్రతికివుంటే బలుసాకైనా నమలవచ్చునని వాడు కమతానికి నీళ్ళువదిలేశాడు.

మరునాటినుంచి మూడురోజుల దాకా దూడలు కట్రాటలనే వుండి పోయాయి.

నాలుగోరోజు మొదలుకొని మా అన్న ఆజ్ఞమీద నేను పసుల కాపరిని అయ్యాను. మనుష్యుల కన్నా పశువులు విశ్వాసంగల జంతువులని చదువుకోవడంవల్ల నేను వాటి విశ్వాసం సంపాదించడానికి ఆపశువులను మంచి పచ్చిక దొరికే స్థలాలకి తోలుకొనిపోయి మేపేవాణ్ణి. రావిరొట్ట, జువ్విరొట్ట కొట్టి మేపేవాణ్ణి. మంచిమేత దొరకడంవల్ల పశువులు పూర్వంలా మందవిడిచి పోయేవికాదు. రోజూ బాగా మేసి డొక్కలు నింపుకునేవి.

పాలికాపు కాశేరోజుల్లో దూడలన్నీ తలోకదిక్కుకీ పారిపోతూ—యిప్పుడు అట్లా పోకపోడానికి మేత బాగా దొరకడమే కారణమని తేలిపోయింది.

అంటే మేతలో యింత మహాత్మ్యం వుందన్నమాట.

చిన్నప్పుడు బళ్లోకి వెళ్లేసమయంలో మా అమ్మ నా జేబులో పోసిన పాలకాయల్లో రెండు ఒక సారి ఒక కుక్కకు వేశాను. అది చచ్చేదాకా నన్ను చూచినప్పుడల్లా తోక ఆడిస్తూ నాచుట్టూ ప్రదక్షిణం చేసేది.

ఈ రెండు విషయాలు స్ఫురణకు వచ్చినప్పుడల్లా మేతలోని మహాత్మ్యమిట్టిదా అనిపిస్తుంది నాకు.

నేడు మేత వేసేవాడే మహాత్ముడౌతున్నాడు.

బాగా మేతవేస్తేనే భర్తను భార్య ప్రేమిస్తుంది.

నటకురాలికి బాగా మేతవేయిస్తాడు కనుకనే డైరెక్టరుగారు ఏంచేయమంటే దానికే ఆమె వూ! అంటుంది.

చిన్న ఉద్యోగి పెద్ద వుద్యోగికి మేతవేస్తేనే ప్రమోషన్లు వస్తాయి.

మేతవేస్తే మంత్రులు మనవారై పోతారు.

గడ్డిపడేస్తే గాడిదలుకూడా తన్నడం మానేస్తాయి.

ప్రభుత్వాలకుగాని, సంస్థలకు

గాని మేతవేస్తే మనకు బిరుదులు వస్తాయి.

పెండ్లిళ్ళలో మేత, సభల్లో మేత, పేరంటాల్లో మేత. ఎక్కడ మేత ఎక్కువేస్తే అక్కడ శోభ ఎక్కువ. మేతవేసేవాడే ఘనుడు. మేత బాగావున్నవాడే యుద్ధంలో విజేత— మేతలోనేవుంది ప్రపంచమంతా.

మేతకు అధిష్టానదేవత లక్ష్మి. లక్ష్మీనాధుడు కనుకనే త్రిమూర్తుల్లో విష్ణుమూర్తి స్థితికారకుడు. అదిలేని మిగతా ఇద్దరిలో ఒకడు యంబ్రహ్మ అయినాడు; రెండవవాడు వీభూతిరాయడు అయినాడు.

అహల్యాజారుడైన సహస్రాక్షుడు నూరు యాగాలుచేసీ అందరకూ మేతవేసి దేవేంద్రుడైనాడు.

ఎన్ని వెధవపనులుచేసినా పైవారికి క్రిందవారికి యింత మేత పడేస్తే ఆ వెధవపనులన్నీ అరిగిపోతాయి.

మేతవేస్తే ధర్మాలు అధర్మాలయిపోతాయి. అధర్మాలు ధర్మాలైపోతాయి. విష్ణ్వాంశంతో పుట్టిన శ్రీకృష్ణుడు పదహారువేల గోపికల్ని చెరిపినా, ఎనమండుగురు పట్టమహిషుల్ని వుంచుకున్నా, అత్తఐన రాధను తగులుకున్నా ఎవడూ నోరెత్తలేక పోయేడు.

విభూతిరాయడు ఏదో పొరపాటున తనంత దా వలచివచ్చిన గంగమ్మకోసం కక్కుర్తిపడ్డాడని ఈసడిస్తూ అది నీకెందుకు నాకు కావాలి విడచిపెట్టవోయి అని శ్రీనాధుడు శివున్ని ఇట్లా ముదలకించాడు.

'సిరిగలవానికి చెల్లును
తరుణులు పదియారువేలు తగ పెండ్లాడన్
తిరిపెమున కిద్దరాండ్రా ?
పరమేశా! గంగవిడుము పార్వతిచాలున్'

మొత్తంమీద ప్రపంచంతరిచి, తరిచి చూస్తే అన్నిటికీ మేతే ప్రధానం అని తోస్తుంది.

మానవునికి ప్రధానావసరాలుగా పెద్దలు ముఖ్యంగా మూడు పేర్కొంటారు. అవి ఏమిటంటే ఆహారం, నిద్ర, మైదునం.

దీనినిబట్టి కూడా మేత ప్రధాన

---

# ఎన్ని యేళ్లు వచ్చినా

తిరుగుతూవుండడమే నీకు ప్రియమైవుంటే—

ఉన్న ఉద్యోగం ఊడిపోతే మనగతి ఏమిటిఅనేభావం నీకు కలగకుండావుంటే—

కొత్తసంగతులు తెలుసుకోవాలనే కుతూహలం ఉంటూ వుంటే—

ఎక్కడికేనా యాత్ర తలపెట్టి ఇప్పుడు తొందరఏమిటి మరి ఒకప్పుడు పోవచ్చునని అనుకుంటే—

చిన్నవాళ్ళతో మాట్లాడే సందర్భంలో 'నేను నీ వయస్సువాడినైవున్నప్పుడు' అని అనకుండా ఉంటే—

నీవు ఇన్నాళ్లుగా సంపాదించిన అనుభవం నీకు ఉపయోగించకుండావుంటే—

## నీవు యువకుడవే.

---

# మన యెదగడం

ఆరోగ్యవంతమైన బిడ్డ ఆరు మాసాలికి రెట్టింపు తూకాన్ని పెంచుతుంది.

పుట్టినప్పటినుండి మూడేళ్లునిండేసరికి ఆబిడ్డతూకం నాలుగురెట్లు అవుతుంది.

బిడ్డ వరసక్రమాన్ని ఎదగదు. అప్పుడప్పుడు ఉబ్బెత్తుగా ఎదుగుతూవుంటుంది.

మగపిల్లలు 17-వ ఏటనూ, ఆడపిల్లలు 14-వ ఏటనూ ఏఒక్క సంవత్సరంలోకంటె ఎక్కువగా ఎదుగుతారు.

15 ఏళ్ళకి ఆడవాళ్లు ఎంత పొడుగువుంటారో అంతే. ఇక ఆ మీద వాళ్లు పొడుగు ఎదగరు. తూకం విషయంలోమాత్రం ఇరవై ఏళ్లు వచ్చేవరకువాళ్లు పెరుగుదల చూపిస్తారు.

పిల్లలు ఎదగడం ఋతువుల్ని పట్టివుంటుంది. వసంత, గ్రీష్మ ఋతువుల్లో అనగా ఏప్రెల్ మాసంమొదలు జూలై మాసంవరకు వారు బాగా ఎదుగుతారు.

మగపిల్లలు ఇరవై ఏళ్ళకు బాగా పొడుగు ఎదుగుతారు. అంటే ఆ మీద వారు ఇక పొడుగు ఎదగరన్నమాట.

స్థానం ఆక్రమిస్తోందన్నమాట.

ఏది లేకపోయినా వుండకలడు కాని మానవుడు మేతలేకండా వుండలేడు. ఒక్క మానవుడేకాదు జీవకోటికంతకూ అది అత్యావశ్యక. దానికోరకే ప్రాకులాట. అది పుష్టిగావుంటే ఏకంచెలూ, గోడలూ దాట నక్కరలేదు.

తనకుండడమే కాకుండా యితరుల కింత మేతవేయగలిగినవాడే నాయకుడు. అతడే రాజు. అతడే విష్ణ్వాంశాసంభూతుడు.

మేతకి లోబడంది ఈ ప్రపంచంలో లేదు.

ఒకసారి భగవంతుడుకూడా మేతకు లోబడి రామదాసు సేవకు కుదురుకొన్నట్టు చదువుకొన్నాం.

భీష్ముడు, కర్ణుడు మొదలగు యోధానయోధులు మేతకు లొంగిపోయే యీ దేహాలు నీవుప్పు తిని పెంచినవి కనక నీచిత్తమొచ్చినట్టు చేసుకోమని రారాజుకి అర్పించారు—

మహా మహా దేవతలుకూడా హవిస్సులకు ఎదురుచూస్తూ వుంటారు. అట్లాంటి అతిరథ మహారథులే మేతకు లొంగిపోయారంటే యీ పిదపకాలంలో మేతకు లొంగనివారెవరు ?


## ఆంధ్రభూమి

### వచ్చే సంచికలో

పాపరాజు 'రంభ'—
తేనె ఆహారపు విలువ—
పురాణాల్లో చంద్రుడు—
మున్నగు వ్యాసాలు.


## మహావాక్యరత్నాలు

బద్ధకం విచారం అనే కుదుటికి చెందింది. ...

కష్టం అనేది బద్ధకంయొక్క కూతురు. ...

మానవుడు ప్రేమించడంకంటె ద్వేషించడం గాఢతరమైవుంటుంది. ఒకసారి ఒక మానవునిహృదయంలో ద్వేషాన్ని పాదుకొలిపామంటే దానిని మరలించడం కష్టం. ...

యుద్ధంయొక్క పర్యవసానం శాంతి ఐనట్లే బద్ధకంయొక్క పర్యవసానం చురుకుతనమై ఉంటుంది. ...

జ్ఞానమనేది రెండువిధాలు : ఒకవిషయమై మనకే తెలిసివుండడం- లేదా ఆ విషయకమైన భోగట్టా ఎక్కడ దొరుకుతుందో తెలిసిఉండడం. ...

—*Dr J ohnson*

డబ్బులేని మనిషి దరిద్రుడే. డబ్బుమాత్రమేగల మనిషి అంతకంటె దరిద్రుడు. ...

—*Rev Bartlett*

దుష్టత్వం అనే చెట్టుయొక్క తల్లివేరు తెగగొట్టడానికి ఎప్పుడుకాని ఒక్కడే ప్రయత్నిస్తూవుంటాడు. దాని కొమ్మలు కొట్టివేయడానికిమాత్రం పలువురు ప్రయత్నిస్తూవుంటారు. ...

—*Thoreau*

సలహా ఇచ్చేవానికంటె దానినిపుచ్చుకుని ఆప్రకారం చేసేవాడు ఒకొక్కప్పుడు గొప్పవాడైవుంటాడు. ...

—*Von Knebel*

నీప్రార్థన ఆలించి పాలించడానికి భగవంతుడికి కొంచెం గడువు ఇయ్యి.

—*Anon*


## గళ్ళచీర - 100పుటలు - అణాలు 8

తెనుగుకుటుంబాలలో నిహితమైవున్న మాధుర్యాన్ని పరిస్ఫుటంచేసే ఆరుచిన్నకథల సంపుటి.

కథలశీర్షికలు :

1. గళ్ళచీర, 2. అమ్మమ్మ, 3. కాఫీ, 4. బాల్య స్నేహం, 5. అత్తాకోడళ్ళు, 6. పెళ్ళిచెడగొట్టిన అవధాని.

రచయిత :

## పురాణం కుమారరాఘవశాస్త్రి, బి.ఎ.

ఆంధ్రభూమి బుక్ డిపో— వేపేరి, మదరాసు.